విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 265 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## ప్రజల రాజధాని 'అమరావతి'ని నిర్మించాలనే నిబద్ధతతో ప్రభుత్వం పనిచేస్తోంది

- 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన మంత్రి
- రూ.57,868 కోట్ల విలువైన 97 పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు వెల్లడి
- 10 ప్రాధాన్యతాంశాలను ప్రకటించిన పయ్యావుల



**అమరావతి**

ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే నిబద్ధతతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆయన శనివారం శాసనసభలో ప్రవేశపెట్టారు. స్వయం సమృద్ధి నమూనాలో వివిధ ఆర్థిక సంస్థల ద్వారా నిధులను సమీకరించి రాజధాని పనులను వేగంగా ముందుకు తీసుకెళు_త్నామని ఈ సందర్భంగా తెలిపారు. - మిగతా2లో

# 3,32,205

## 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ రూపకల్పన

- పేదలకు వివిధ రూపాల్లో లబ్ధి రూ.51,883 కోట్లు
- పింఛన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం... తదితరాలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రూ.91,527 కోట్లు
- సాగునీటి రంగానికి రూ.18,223 కోట్లు
- రూ.3,32,205 కోట్ల అంచనాతో రాష్ట్ర బడ్జెట్
- ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

బడ్జెట్: రూ.3,32,205 కోట్లు

రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు


మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు

రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు

ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లు

*శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశ పెట్టారు.*

2









## కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుంది

- హస్తం పార్టీపై మోదీ విమర్శలు
- అసోంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- విపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధాని ఫైర్
- కాంగ్రెస్ పాలనలో అసోం భయం గుప్పిట్లో ఉండేదని ఎద్దేవా
- 'కాంగ్రెస్ హయాంలోనే 2జీ, 3జీ టెక్నాలజీ- అలాగే 2జీ స్కామ్ కూడా'




## ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

- మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది: అమిత్ షా
- కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదు
- మోదీ ప్రభుత్వం హయాంలో సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పారు- అమిత్ షా కీలక వ్యాఖ్యలు

మిగతా2లో

## గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు!

- దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఏపీపీఎస్సీలో అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటుకు ఉత్తర్వులు
- 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు
- హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు
- అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు




**అమరావతి**

ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు అక్రమాలపై దర్యాప్తునకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. చీఫ్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. మరో సభ్యుడిగా CID ఎస్పీ కె.చక్రవర్తి నియమితుల య్యారు. దర్యాప్తునకు సంబంధించి సిట్‌కు అన్ని అధికారాలు అప్పగించారు. సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి ఎలాంటి

- మిగతా2లో

## లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు... నా పని నేను చేస్తున్నా



- పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు
- ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడి

లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నానంటూ టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో నిన్న నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నామని, వారి పనిపై సర్వేలు నిర్వహించి వ్యక్తిగత నివేదికలను సీల్డ్ కవర్లలో అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ నివేదికలు వారికి అద్దం పట్టినట్టుగా ఉంటాయని, లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తొమ్మిది ముఖ్య అంశాలపై అంచనా వేసి నివేదికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 1995 -96 మాదిరిగానే నిక్కచ్చిగా వ్యవహరిస్తానని పేర్కొన్న చంద్రబాబు .. సీల్డ్ కవర్లలో ఇచ్చే నివేదికల ద్వారా ఎమ్మెల్యేల బలాలు, బలహీనతలను స్పష్టంగా తెలియజేస్తున్నామని, మార్పు రాకపోతే నష్టం వాళ్లకేనని హెచ్చరించారు. ఇకపై ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

మిగతా2లో




## అమెరికా ఒప్పందంపై ప్రధాని, మంత్రులు భ్రమలు కల్పిస్తున్నారు

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై మరోసారి రాహుల్ విమర్శలు
- వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపణ
- ప్రధాని, ఆయన మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని విమర్శ
- ఎక్స్‌లో వీడియో విడుదల చేసిన రాహుల్

మిగతా 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు కోబ్రా కమాండోల దుర్మరణం
- ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు కోబ్రా కమాండోల మృతి చెందారు
- ధమ్తరి జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన కమాండోల కారు
- ఈ ఘటనలో మరో కమాండోకు తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం



మిగతా2లో

## భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో రూ.40 కోట్ల విలువైన హెరాయిన్ జారవిడిచిన డ్రోన్


- శుక్రవారం రాత్రి అనుమానిత డ్రోన్ కదలికలను గుర్తించిన స్థానికులు
- డ్రోన్ ఏదో పదార్థాన్ని జారవిడిచినట్లు గుర్తించిన స్థానికులు
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



మిగతా2లో

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

- మహా శివరాత్రి
- శివుడు లింగాకారంలో ఆవిర్భవించిన పవిత్ర దినమని సీఎం చంద్రబాబు వెల్లడి
- జాగరణలు, శివార్చనలతో పండుగ జరుపుకోవాలని పిలుపు
- పరమశివుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష




మిగతా2లో

# 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్

శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశ పెట్టారు. అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగుల పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పేర్కొన్నారు.

**బడ్జెట్ కేటాయింపులు:**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. ఎన్టీఆర్ భరోసా పథకానికి రూ.27,719 కోట్లు, దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతుకి రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు, ఉపకారవేతనాలు రూ.3,836 కోట్లు, రూ.సమగ్ర శిక్ష 2,946 కోట్లు, రూ.ఉన్నత విద్య 2,566 కోట్లు కేటాయించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.2,161 కోట్లు, మన బడి, మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి రూ.1,232 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర రూ.654 కోట్లు, యువత, క్రీడలకు రూ.438 కోట్లు, వీబీజీ రామ్‌జీకి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణం రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ రూ.4,000 కోట్లు, జల్‌జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, ఆయుష్మాన్ భారత్ రూ.838 కోట్లు కేటాయించారు.

**వ్యవసాయం-నీటి భద్రత కేటాయింపులు**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం-నీటి భద్రత కేటాయింపులు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6,600 కోట్లు, రూ.పోలవరం 6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు.

**మూలధన వ్యయం పెంపు**

మూలధన వ్యయాన్ని గత బడ్జెట్ కంటే ప్రభుత్వం పెంచింది. 2025-26 రివైజ్డ్ అంచనాల్లో మూలధన వ్యయం 39,497.56 కోట్లు ఉండగా, 2026-27 బడ్జెట్ అంచనాల్లో మూలధన వ్యయం రూ.53,915.38 కోట్లు పెంచింది. గత ఏడాది కంటే మూలధన వ్యయాన్ని రూ.14,417.82 కోట్ల మేర ప్రభుత్వం పెంచింది. మూలధన వ్యయం పెంచడం ద్వారా ఆస్తుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. మూలధన వ్యయానికి ఎక్కువ కేటాయింపులు జరపలేదని గత ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయని మూలధన వ్యయం కేటాయింపుల విషయంలో నాటి వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాన్ని వివిధ సందర్భాల్లో కాగ్ తప్పు పట్టిందని పయ్యావుల వెల్లడించారు.

**పన్నుల ద్వారా ఆదాయం**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో రూపాయి రాక పన్నుల ద్వారా ఆదాయం 38 శాతం, పన్నేతర ఆదాయం 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 10 శాతం ఉంది. రూపాయి పోక సంక్షేమం 17 శాతం, విద్య 11 శాతం, ఆర్థికం 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం 6 శాతం, జలవనరులు 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ 4 శాతం, విద్యుత్ రంగం 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు 18 శాతంగా పేర్కొన్నారు.

**రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు**

రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ.41,118.36 కోట్లు ఉండగా, 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.22,002.50 కోట్లు ఉండనుంది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు రూ.80,567.47 కోట్లు ఉంటే, 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ.75,868.09 కోట్లు ఉండనుంది. న్నుల ద్వారా ఆదాయం 38 శాతం, పన్నేతర ఆదాయం 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 10 శాతం రానుంది. సంక్షేమం ద్వారా 17 శాతం, విద్య 11 శాతం, ఆర్థికం 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం 6 శాతం, జలవనరులు 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ 4 శాతం, విద్యుత్ రంగం 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు 18 శాతం జరుగనున్నాయి.

**ప్రజలకు తెలియాలనే ప్రస్తావించాం**

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ రకాల చర్యలను బడ్జెట్‌లో మంత్రి పయ్యావుల ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణ చర్యలను మంత్రి బడ్జెట్లో ప్రస్తావించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను బడ్జెట్లో ప్రభుత్వం పొందుపరిచింది. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియచేయడం కోసమే వివరాలను బడ్జెట్టులో ప్రస్తావించామని ప్రభుత్వం వర్గాలు తెలిపారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలు తగ్గించమని వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపామని మంత్రి పయ్యావుల వెల్లడించారు. 12.3 శాతంగా ఉన్న వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆయా ఆర్థిక సంస్థలను ఒప్పించామన్నారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాల్లో ఇప్పటి వరకు రూ.43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని సంప్రదింపులు జరిపామన్నారు. సంప్రదింపుల ఫలితంగా ఏడాదికి రూ.327 కోట్ల మేర ఆదా అయిందని తెలిపారు. మరో రూ.1.20 లక్షల కోట్లకు వడ్డీ రేట్లు తగ్గించాలని సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల్లో రూ.24,811 కోట్లు చెల్లింపులు జరిపామన్నారు. ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణకు ఇరిగేషన్, రహదారుల పనుల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.37,030 కోట్లు వ్యయం చేశామన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీల బలోపేతం నిమిత్తం ఇప్పటి వరకు ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ.3,797 కోట్ల మేర బదలాయించామన్నారు.

**స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు**

గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు పెట్టామని దీని ఫలితంగా కేంద్రం నుంచి నిధుల విడుదల మరింతగా పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్దరించడానికి తెచ్చిన వివిధ సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. సాస్కి కింద ఇప్పటి వరకు రూ.6,544 కోట్ల మేర నిధులను వినియోగించుకున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో రూ.1,438 కోట్లు సాస్కి నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని అన్నారు. సంపద సృష్టిలో భాగంగా ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటును మంత్రి పయ్యావుల ప్రతిపాదించారు. రూ.100 కోట్ల కార్పస్‌తో ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ వెల్త్ ఫండ్ ద్వారా దేశంలోని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులను ప్రభుత్వం పెట్టనుంది. ఈ మేరకు ఏపీ వెల్త్ ఫండ్‌లో భాగస్వాములు కావాల్సిందిగా ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నట్టు బడ్జెట్‌లో వెల్లడించారు. వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది.

# ప్రజల రాజధాని 'అమరావతి'ని నిర్మించాలనే నిబద్ధతతో ప్రభుత్వం పనిచేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

రూ.57,868 కోట్ల విలువైన 97 పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే తమ ప్రభుత్వ నిబద్ధతకు ఇది స్పష్టమైన నిదర్శనమని పయ్యావుల అన్నారు. ఇతర పట్టణాల్లోనూ ప్రాజెక్టులు: ప్రజల రాజధాని అమరావతి అభివృద్ధికి మద్దతు అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా కల్పించే ప్రక్రియను ప్రారంభించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలను మంత్రి పయ్యావుల కేశవ్ తెలియజేశారు. అమృత్ 2.0 పథకం కింద 117 పట్టణ, స్థానిక సంస్థలలో మొత్తం 506 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అన్నారు. అదనంగా యూఐడీఎఫ్, ఏఐఐబీ సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులు కూడా పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పయ్యావుల కేశవ్ అన్నారు.

**25 లక్షల గృహాలు అందించడమే లక్ష్యం**

ఈ 2 ఏళ్ల వ్యవధిలో యూఐడీఎఫ్ కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ.4 వేల కోట్లను మంజూరు చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో ఆధునిక మెట్రో రైలు వ్యవస్థలో ప్రయాణించే కల త్వరలో సాకారం అవుతుందన్నారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ), ఎన్టీఆర్ నగర్స్ కింద ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు 25 లక్షల గృహ పట్టాలు లేదా ఇళ్లను అందించి, సొంత ఇంటి కలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యమని పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.



**బడ్జెట్ కేటాయింపులు**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ శాఖలకు నిధులు కేటాయించారు. విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, అమరావతికి రూ.6,000 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు, పాఠశాల విద్యాశాఖకి రూ.32,308 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకి రూ.22,942 కోట్లు, పర్యావరణ అటవీశాఖకి రూ.714 కోట్లు కేటాయించారు. మున్సిపల్ శాఖకి రూ.14,539 కోట్లు, హోంశాఖకి రూ.9,165 కోట్లు, ఎక్సైజ్ శాఖకి రూ.500 కోట్లు, మౌలిక సదుపాయాల, పెట్టుబడుల శాఖకి రూ.1,283 కోట్లు, సమాచార సాంకేతిక శాఖకి రూ.536 కోట్లు, పౌరసరఫరాల శాఖకి రూ.3,821 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, ఎస్సీ సంక్షేమం రూ.20,644 కోట్లు, ఎస్టీ సంక్షేమం రూ.9,190 కోట్లు, బీసీ సంక్షేమం రూ.51,021 కోట్లు, మైనారిటీ సంక్షేమం రూ.6,090 కోట్లు, మహిళాశిశు సంక్షేమం రూ.4,582 కోట్లు, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ రూ.19,306 కోట్లు, కార్మిక శాఖకి రూ.735 కోట్లు కేటాయించారు.

**బడ్జెట్‌లో పది ప్రాధాన్యత అంశాలు**

రాయసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, నగర ఆర్థిక వ్యవస్థలు, వీబీ జీ రామ్ జీ, రాష్ట్ర సంపద నిధి, నేతలన్నలకు ఉచిత విద్యుత్, స్కూళ్లు, హాస్టళ్ల మౌలిక సదుపాయాలు, టీఆర్ఈడీ ఎస్ అమలు, క్వాంటమ్ కంప్యూటింగ్, దివ్యాంగులకు ఉచిత బస్సు సర్వీస్, 3 వేల కొత్త పోలీస్ వాహనాలను పది ప్రాధాన్యత అంశాలుగా పయ్యావుల కేశవ్ ప్రకటించారు.

## సామాజిక వర్గాన్ని నమ్ముకున్న వైసీపీ...

**విశాఖపట్టణం :** ఏదైనా ఒక్కసారి చేస్తేనే వర్క్ అవుట్ అవుతుంది. పదే పదే అదే మాట అంటే ప్రజలు వినరు. తెలంగాణలో కెసిఆర్ ని తీసుకుందాం. రెండుసార్లు తెలంగాణ సెంటిమెంట్తో ఎన్నికలకు వెళ్లి గెలిచారు. కానీ మూడోసారి మాత్రం సెంటిమెంట్ తగ్గించి.. జాతీయ భావాలతో వెళ్లారు. అయినా సరే అక్కడి ప్రజలు గుర్తించలేదు. ఏపీలో కూడా అటువంటి సీన్ ఉంది. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో రకాల ప్రయోగాలు చేశారు. అందులో కులప్రయోగం ఒకటి. 2014లో కాపులకు రిజర్వేషన్లు ఇస్తానని ప్రకటించారు చంద్రబాబు. ఆ ఒక్క అంశాన్ని పట్టుకొని ముద్రగడ పద్మనాభం పెద్ద ఉద్యమమే చేశారు. అది అంతిమంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చింది. కానీ అదే ముద్రగడ పద్మనాభం వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాన్ని వదిలేశారు. అదే ముద్రగడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినా మొన్నటి ఎన్నికల్లో కాపులు ఇటువైపు చూడలేదు.కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లారు ముద్రగడ పద్మనాభం. 2016 జనవరి 31న తుని కేంద్రంగా ముద్రగడ నేతృత్వంలో కాపు గర్జన సభ ఏర్పాటు చేశారు. చివరకు ఆ ఉద్యమం రైలు తగలబెట్టే వరకు వచ్చింది. ముద్రగడపై కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా తీసుకున్న కొన్ని రకాల నిర్ణయాలు కాపులను ఆకర్షించాయి. నాడు ముద్రగడపై తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన కేసులను కాపు కులం పై జరిగిన దాడిగా చిత్రీకరించడంలో జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయ్యారు. తద్వారా అప్పట్లో టిడిపి పొలిటికల్ గా భారీ డ్యామేజ్ కు గురైంది.అయితే తాజాగా అంబటి రాంబాబు అరెస్టు ఎపిసోడ్ ను కాపులపై జరుగుతున్న దాడిగా చిత్రీకరించేందుకు మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టారు.

## లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు... నా పని నేను చేస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

ఇదే సందర్భంగా లోకేశ్ తన బాధ్యతలను సమర్ధంగా నిర్వహిస్తున్నారని కితాబు ఇచ్చారు. ముఖ్యంగా మంగళగిరి చేనేత చీరలకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించే ప్రయత్నాలను అభినందిస్తూ, ఇవి చేనేత రంగానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రేపు (ఫిబ్రవరి 15) జరుపుకోనున్న ఈ పవిత్రమైన రోజున, శివుని అనుగ్రహం అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రసిద్ధ శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం కొలువై ఉన్న పవిత్ర భూమి మన రాష్ట్రం. శివపురాణం ప్రకారం, భక్త సులభుడైన శివుడు ఈ రోజే లింగాకారంలో ఆవిర్భవించారు. ఈ పర్వదినాన శివారాధనతో మహాశివుని అనుగ్రహం కలిగి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను" అని తన సందేశంలో పేర్కొన్నారు. ప్రజలందరూ శివార్చన, జాగరణలతో మహా శివరాత్రిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పరమశివుని కృపాకటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

## గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు!

-మొదటిపేజీ తరువాయి

ఆంక్షలు లేకుండా పూర్తి అధికారం ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఇ్రారాజలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం సూచనలు చేసింది.

**కీలక ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు**

ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై కొద్దిరోజులు కిందట ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్ కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది. ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది.

**169 గ్రూప్-1 పోస్టులకు 2018లో నోటిఫికేషన్**

2018లో అప్పటి ప్రభుత్వం 169 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా 2019లో పరీక్షలను నిర్వహించారు. 2021లో పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జవాబుపత్రాలను డిజిటల్ వాల్యుయేషన్ చేశారని నోటిఫికేషన్ ప్రకారం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు 2021లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌పై విచారించిన న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఏపీపీఎస్సీ 2022లో మాన్యువల్‌గా మూల్యాంకనం జరిపిన తర్వాత ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షా జవాబు పత్రాలను హ్యాయ్ ల్యాండ్‌లో ఒకసారి, వేరే ప్రాంతంలో మరోసారి మూల్యాంకనం జరిపారని దీనివల్ల తాము అనర్హులు అయ్యామని పలువురు అభ్యర్థులు 2022లో హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

**అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకులోబడే**

ఈ వ్యాజ్యాలపై హైకోర్టు సింగిల్ జడ్జి విచారణ జరిపింది. ఈ దశలో ఇంటర్వ్యూలను నిలువరించలేమన్న న్యాయస్థానం ఇంటర్వ్యూ నిర్వహించేందుకు అనుమతినిచ్చింది. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వారిని ఉద్యోగాల్లో నియమించాలని కోర్టు సూచించింది. నియామకాలు జరిపే సమయంలో అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకులోబడే ఉండాలంటూ అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చారు.

**అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు**

ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన వారు, పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. అప్పీళ్లలో ఉద్యోగాలకు ఎంపికన అభ్యర్థులు కొందరు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. మాన్యువల్ మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

## కొరకరాని కొయ్యగా విష్ణుకుమార్ రాజు

**విశాఖపట్టణం :** కూటమి ప్రభుత్వంలో విశాఖ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కొరకరాని కొయ్యగా మారారు. ఆయన వ్యాఖ్యలు ప్రభుత్వంతో పాటు కూటమిని కూడా ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. వరసగా ఆయన ప్రభుత్వానికి, కూటమికి వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయి. విష్ణుకుమార్ రాజు రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో బీజేపీ నుంచి గెలిచిన విష్ణుకుమార్ రాజు 2024 అంటే పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికయ్యారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆయన రూటు మారింది. గతంలో వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడిన విష్ణుకుమార్ రాజు ఇప్పుడు అధికార పక్షంలో ఉంటూ కూడా తాను ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.విష్ణుకుమార్ రాజు కొంత ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉన్నందున ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారన్నకామెంట్స్ కూడా ఎక్కువగా వినపడుతున్నాయి. ఇటీవల రుషికొండ ప్యాలెస్ పై మంత్రి వర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయాన్ని విష్ణుకుమార్ రాజు తప్పు పట్టారు. దానిని స్టార్ హోటల్ కు ఇస్తే సామాన్యులకు ఎలా ప్రవేశం దొరకుతుందని ఆయన సూటిగానే ప్రశ్నించి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టారు. తర్వాత భోగాపురం ఎయిర్ పోర్టు లో ట్రయల్ రన్ పూర్తయిన సందర్భంగా కూడా విష్ణుకుమార్ రాజు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే కంటే విశాఖ నుంచి విజయవాడకు వందేభార్ రైలులో వెళితే సమయం ఆదాఅవుతుందని చెప్పి ఇబ్బందిలోకి నెట్టారు. రైల్వే మంత్రికి విశాఖ నుంచి విజయవాడకు వందే భారత్ రైళ్లు వేయాలని తాను కోరతానని విష్ణుకుమార్ రాజు చెప్పారు.ఇక గూగుల్ డేటా సెంటర్ పై కూడా ఆయన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలకలం రేపాయి. గూగుల్ డేటా సెంటర్ వస్తే విశాఖ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని, పర్యావరణం దెబ్బతింటుందన్న ఆందోళలనను విష్ణుకుమార్

# పీఎంవో పేరును సేవతీర్ధ్ గా మార్చాలని నిర్ణయం.

కేంద్ర క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలకు ఆమోదం.




**న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం కేంద్ర క్యాబినెట్ సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ. 1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలో మీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలో మీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్ ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ. 2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 3,175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ. 4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ. 3,320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్‌లో కేటాయింపులు





✸ బడ్జెట్‌లో రూ.6,660 కోట్లు కేటాయింపు

**అమరావతి, ఫిబ్రవరి 14:** రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో రైతులకు తీపికబురు చెప్పింది.. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్నదాత సుఖీభవ పథకానికి భారీగా నిధులు కేటాయించింది. ఈ మేరకు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టగా, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ శాఖ కు సంబంధించి కేటాయించిన నిధుల వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ 2026-2027 ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ లో రైతులకు తీపికబురు చెప్పారు.. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి నిధుల పై కీలక ప్రకటన చేశారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో 46.86 లక్షల రైతు కుటుంబాలకు రూ. 20,000 చొప్పున పెంచిన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మొత్తం రూ. 6,660 కోట్లను విడుద చేసిన విషయాన్ని పయ్యావుల కేశవ్ గుర్తు చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 13,598 కోట్లు కేటాయింపును ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఈ బడ్జెట్‌లో రూ. 6,660 కోట్లు కేటాయించారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. కొత్తగా అమలు చేసిన జీఎస్‌టి 2.0 సంస్కరణల ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించిన ఉత్పత్తులు, వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్ల పై పన్ను భారం గణనీయంగా తగ్గింది. దీనివల్ల రైతులకు ప్రత్యక్షంగా లాభం చేకూరింది. పశుసంపదకు పొంచివున్న ఆరోగ్యపర మైన ప్రమాదాలను తగ్గించే దిశగా పశు భీమా పథకం అమలుకు మేము నిరంతరం ప్రాధాన్యత ఇస్తున్నాము. పశువైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి కొత్త పశు వైద్య భవనాల నిర్మాణానికి రూ. 20 కోట్లను కేటాయిస్తూ మౌలిక వసతులను విస్తరిస్తున్నాము. అలాగే, గత బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించక పోయినా, మా ప్రభుత్వ సంకల్పం ఎంత స్పష్టమో దానికి నిదర్శనం మత్స్యకార సేవలో పథకం అమలు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని రూ. 10,000 నుండి, రూ. 20,000 కు పెంచాము. దిని ద్వారా సుమారు 1.2 లక్షల మత్యకార కుటుంబాలు లాభం పొందుతున్నాయి అని తెలిపారు. గత ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధికి భారీగా కేటాయింపులు చేసినప్పటికీ, వాటిని సమర్థవంతంగా వినియోగించలేదు. 2019-24 మధ్య కాలంలో ధరల స్థిరీకరణ నిధికి రూ. 7,500 కోట్లను బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ, ఐదేళ్ల కాలంలో కేవలం రూ. 880 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. అవసరమైన సందర్భాలలో ప్రభుత్వం ఎంత వేగంగా స్పందించాలనే దానికి మా ప్రభుత్వం ఉదాహరణగా నిలిచింది. ధరల స్థిరీకరణ నిధికి రూ. 300 కోట్లను మాత్రమే కేటాయించినా, ఒక్క సంవత్సరం లోనే రూ. 1,200 కోట్లకు పైగా ఖర్చుచేసి రైతులకు ఉపశమనం కల్పించాము. తోతాపురి మామిడి రైతులు, ఉల్లి రైతులు, కోకో గింజల సాగుదారులు, పొగాకు రైతులు తదితరులకు మద్దతు అందించాము. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ధరల స్థిరీకరణ నిధికి 500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 53.2 లక్షల సభ్యులకు సేవలు అందిస్తూ, రూ. 7,600 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలను మంజూరు చేశాయి. ముఖ్య మైన సాధనగా, మొత్తం 2,021 ప్యాక్స్‌లను డిజిటలైజ్ చేయగా, వాటిలో 2,017 సంఘాలు ఈ-ప్యాక్స్‌గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. దినివల్ల సేవల అందించడంలో ఆలస్యం గణనీయంగా తగ్గి పారదర్శకత పెరిగింది అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

# బడ్జెట్ సమయంలో మహిళా ప్రజా ప్రతినిధుల ఆధ్యాత్మిక శోభ



✸ చంద్రబాబు, పవన్ లను కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు





**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆధ్యాత్మిక శోభతో ఒకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవిత, పరిటాల సునీత తో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాటడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజా ప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లను కూడా కలిసి మాట్లాడారు. దీంతో శాసనసభ ప్రాంగణంలో సందడి వాతావరణం కనిపించింది.



## పోలీసులకు గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ పునరుద్ధరణ.. ఆర్థిక మంత్రి




అమరావతి, ఫిబ్రవరి 14: ఏపీ పోలీసులకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌లో గుడ్ న్యూస్ వినిపించారు. పోలీస్ సిబ్బందికి గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. ఈ పథకం కింద కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకూ ఉచిత బీమా కవరేజీ అందించనున్నారు. మరోవైపు బడ్జెట్ ప్రసంగంలో పోలీసులకు కొత్త వాహనాలు, టీఏ, డీఏ బకాయిల చెల్లింపులు వంటి విషయాల పైనా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టత ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. 2026 -27 బడ్జెట్ సందర్భంగా ఏపీ ప్రభుత్వం రాష్ట్రం లోని పోలీసులకు శుభవార్త చెప్పింది. పోలీసుల కోసం ఓ పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగంలో ఏపీ ప్రభుత్వం పోలీస్ శాఖలో తీసుకువచ్చిన ఆధునికీకరణ కార్యక్రమాలతో పాటుగా వారికి అమలు చేస్తున్న సంక్షేమ చర్యల గురించి పయ్యావుల కేశవ్ వివరించారు. ఈ క్రమంలోనే పోలీస్ శాఖలో ఉచిత బీమా కవరేజీ అందించే గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు రూ. 20 లక్షలు నుంచి రూ. 45 లక్షల వరకు ఉచితంగా బీమా కల్పిస్తారు. ఇదే సమయంలో పోలీస్ శాఖకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మరికొన్ని శుభవార్తలు కూడా అందించారు. మూడు వేల నూతన వాహనాలను ఏపీ పోలీసులకు త్వరలో అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల కట్టడి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా లోనూ ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు పయ్యావుల కేశవ్ తెలిపారు. టెక్నాలజీ సాయంతో ఏపీ పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్న మంత్రి ఇందులో భాగంగా ఏఐ ఆధారిత ప్రాజెక్టులు, స్మార్ట్ పోలీసింగ్ ల్యాబులు, సీసీటీవీ, డ్రోన్లు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఏపీలో కొత్త పోలీస్ అకాడమీ కోసం 94 ఎకరాలు కేటాయించినట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. పోలీస్ అకాడమీ నిర్మాణ పనుల కోసం ఈ బడ్జెట్లో రూ. 15 కోట్లు కేటాయించామన్నారు. చిత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలలో కొత్తగా నాలుగు ఇండియా రిజర్వ్ ఏపీఎస్పీ బెటాలియన్లు ప్రారంభించిన విషయాన్ని ప్రస్తావించారు. వీటి ద్వారా 3,920 పోస్టులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఏపీలో కొత్తగా 5,757 మంది స్టైపెండరీ కేడెట్ ట్రైనీ కానిస్టేబుళ్లను నియమించామని, వీరికి ఇచ్చే స్టైఫండ్ కూడా రూ. 4,500 నుంచి 12,000కు పెంచినట్లు తెలిపారు. పోలీసులకు ఇవ్వాల్సిన టీఏ, డీఏ బకాయిలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ చెల్లింపుల కోసం రూ. 500 కోట్లు విడుదల చేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. ఈగల్ టీమ్ ద్వారా గంజాయి సాగు, అక్రమ రవాణాను అడ్డుకుంటున్నామని వెల్లడించారు. శక్తి యాప్ పేరుతో మహిళల భద్రత కోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ తెస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

### దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం బడ్జెట్ లో ప్రకటన




**అమరావతి, ఫిబ్రవరి 14:** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు గుడ్ న్యూస్ చెప్పింది. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపింది. బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల కేశవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇంధ్ర ధనస్సు పేరుతో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నట్లు తెలిపారు. అయితే ఎప్పటి నుంచి ఈ పథకం అమలు చేస్తారనే దాని పై పయ్యావుల కేశవ్ స్పష్టత ఇవ్వలేదు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇంధ్ర ధనస్సు పేరుతో దివ్యాంగులకు వరాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. మరో వైపు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ఇంధ్ర ధనస్సు పేరుతో ఏడు వరాలు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల తరహాలోనే దివ్యాంగులకు కూడా ఆర్థిక సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లతో పాటుగా పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌ల లోకి దివ్యాంగ ప్రతినిధులను నామినేట్ చేస్తామని చంద్రబాబు తెలిపారు. శాప్ ద్వారా దివ్యాంగులకు క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్ మెంట్ స్కీములు అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు. ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ కేటాయించటంతో పాటుగా స్కూళ్లు, కాలేజీలలో చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు వారు ఉన్నచోటే పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని అప్పట్లో చంద్రబాబు ప్రకటించారు. దివ్యాంగుల కోసం అమరావతిలో దివ్యాంగ భవన్ కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది.


## ముందు త్రిష సంగతి ఏమిటో తేల్చండి

విజయ్ పై బీజేపీ చీఫ్ సంచలన కామెంట్స్..!!



**తమిళనాడు:** మరో రెండు నెలల్లో తమిళనాడు రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అక్కడి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. నేతల మధ్య మాటలు కోటలు దాటుతున్నాయి. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయికి హీట్ పెరిగిపోయింది. తాజాగా తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ తమిళ నటుడు–టీవీకే పార్టీ అధినేత విజయ్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలు తమిళనాడులో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. విజయ్ అభిమానులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఇంకా వేసవికాలం రాకముందే తమిళనాడు రాజకీయాలు రాష్ట్రాన్ని నిప్పుల కుంపటిలా మారుస్తున్నాయి. త్వరలో ఆ రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీల మధ్య మాటల యుద్ధం మరో లెవెల్‌కు చేరుకుంది. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ టీవీకే పార్టీ అధినేత విజయ్ ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రముఖ నటి త్రిషతో విజయ్ ను ముడిపెడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు టీవీకే కార్యకర్తలు, అభిమానులకు ఆగ్రహం తెప్పించాయి. హీరోయిన్ త్రిష నుంచి విజయ్ బయటకు వస్తేనే ఏమైనా జరుగుతుందంటూ చేసిన ఘాటు వ్యాఖ్యలు నాగేంద్రన్ ను ఇరకాటం లోకి నెట్టాయి. విజయ్ వ్యక్తిగత జీవితాన్ని, రాజకీయ భవిష్యత్తుని లక్ష్యంగా చేసుకుని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు నైనార్ నాగేంద్రన్ విజయ్ పార్టీని తీవ్ర స్థాయిలో విమర్శించారు. విజయ్ రాజకీయ అనుభవాన్ని ప్రశ్నించిన ఆయన టీవీకే ఓటు బ్యాంకు వాదనలను కొట్టిపారేయడంతో పాటు అధికార డీఎంకే పైనా విమర్శలు గుప్పించారు. మీడియాతో నాగేంద్రన్ మాట్లాడుతూ విజయ్ రాజకీయ విశ్వసనీయతను, అనుభవాన్ని నాగేంద్రన్ తనదైన శైలిలో తీవ్రంగా ప్రశ్నించారు. పాపం విజయ్‌కి ఏమీ తెలియదు, అతనికి సున్నా అనుభవం, ముందు అతన్ని తన ఇంటి నుండి బయటకు రావాలని చెప్పండి. త్రిషతో తన సంబంధం నుండి అతను బయటపడితేనే వాస్తవాలను చూడగలడు. ఒక రాష్ట్రానికి నాయకత్వం వహించడానికి ప్రయత్నించే ముందు అతను తన కుటుంబ సంబంధాలను సరిచేసుకోవాలి. తనకు కుటుంబంలో సరైన సంబంధాలను కొనసాగించాలి, గొప్ప నాయకులు ఉద్యమాలను ఎలా నిర్మించారో నేర్చుకోవాలి అని అన్నారు. తన వాదనను మరింత బలంగా వినిపించేందుకు నాగేంద్రన్ ఒక సామెతను చెప్పుకొచ్చారు. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎగిరనట్టు ఉంది విజయ్ తీరు అంటూ సెటైర్ వేశారు. ప్రతిదానికి అనుభవం కావాలి అని చెప్పుకొచ్చిన నాగేంద్రన్ కుండలో ఏది ఉందో అదే పోయగలరు అని వ్యాఖ్యానించారు. ఓటు షేర్ గురించి టీవీకే చేసిన వాదనలను కూడా నాగేంద్రన్ కొట్టిపారేశారు. ఒక నటుడు అయినంత మాత్రాన అతడు 32% ఓట్లను దక్కించుకుంటాడని ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. ఒకప్పుడు విజయకాంత్ సభలకు కూడా భారీగా జనసందోహం తరలివచ్చేదని గుర్తు చేసిన నాగేంద్రన్ అ వి ఓట్లుగా మార్చుకోవడంలో విజయకాంత్ విఫలమయ్యారని చెప్పారు. మొత్తానికి తమిళనాట రాజకీయాలు రంజుగా సాగుతున్నాయి. ఈ సారి ఎన్నికల పై చాలా గట్టిగా ఫోకస్ చేసింది కమలం పార్టీ. వీలైనన్ని ఎక్కువ సీట్ల పై కన్నేసింది. ఓటు శాతం కూడా ఈ సారి బీజేపీకి పెరిగే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అయితే విజయ్ పార్టీ ఎంట్రీతో ప్రధాన పార్టీలైన డీఎంకే కాంగ్రెస్ కూటమి, అన్నాడీఎంకే బీజేపీ కూటమిలకు చెమటలు పడుతున్నాయనేది అక్కడి అనలిస్టులు చెప్తున్నారు. విజయ్ రాకతో ఏ పార్టీకి ఓట్లు చీలుతాయో అంతు చిక్కడం లేదని పలు సర్వే సంస్థలు కూడా భావిస్తున్నాయి.

## విప్రో తమ ఉద్యోగులకు బంపర్ ఆఫర్ ఇచ్చింది.




**బిజినెస్ డెస్క్ :** దేశీయ టెక్ దిగ్గజం విప్రో బంపర్ ఆఫర్ ఇచ్చింది. తమ ఉద్యోగుల జీతాల పెంపుదలను మార్చి 1 నుండి అమలు చేయనుంది. సెప్టెంబర్ 2024 లో చివరిసారిగా ఇంక్రిమెంట్లు ఇచ్చిన తర్వాత మళ్లీ అప్రైజల్స్ ప్రకటించడం ఇదే తొలిసారి. దాదాపుగా ఏడాదికి పైగా వాయిదా పడుతూ వచ్చిన ఈ నిర్ణయం ఇప్పుడు అమలులోకి వస్తోంది. పెరిగిన జీతాల శాతం ఎంత అనే దాని పై విప్రో యాజమాన్యం ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితుల్లో నెలకొన్న మందగమనం, భౌగోళిక రాజకీయ అనిశ్చితి, క్లయింట్లు టెక్నికల్ బడ్జెట్‌ను కుదించడం వంటి కారణాలతో గతంలో బేస్ పే సవరణలను నిలిపివేసింది విప్రో. వేతన పెంపుదల విషయంలో యాజమాన్యం ఇంకా తర్జనభర్జన పడుతోందని, దావోస్ లోని ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశం తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు విప్రో చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్. అప్రైజల్స్ ఉంటాయని, ఎప్పుడనే విషయం పై ఇంకా తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందని అన్నారు. దీనికి వాస్తవ రూపాన్ని ఇచ్చింది విప్రో మేనేజ్మెంట్, మార్చి 1 నుండి జీతాలు పెంచనున్నట్లు తెలిపింది. ఈ వేతన పెంపుదల ఇతర పోటీ కంపెనీల విధానాలతో పోలిస్తే భిన్నంగా ఉంటోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసిఎస్) తన వేతన పెంపుదల సైకిల్ ను ఏప్రిల్ నుండి సెప్టెంబర్ కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ నుండి రెండు నుండి ఎనిమిది వాతం వరకు పెంపుదలను అమలు చేసింది. ఇన్ఫోసిస్ దశలవారీగా ఇంక్రిమెంట్లను విడుదల చేసింది. అయిదు నుండి ఎనిమిది శాతం వరకు పెరుగుదల లభించింది. కాగ్నిజెంట్ కూడా మొదట జీతాల పెంపుదలను వాయిదా వేసింది గానీ సంవత్సరం లోపే వాటిని తిరిగి ప్రారంభించింది. ఇక తాజాగా విప్రో కూడా అదే బాట పట్టింది. డిసెంబర్ త్రైమాసికంలో విప్రో ఆదాయం 5.5 శాతం పెరిగి 23,555 కోట్ల రూపాయలకు చేరుకుంది. నికర లాభాలు ఏడు శాతం తగ్గాయి. 3,145 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. బేస్ శాలరీ పెంపుదల వాయిదా పడినప్పటికీ, విప్రో వేరియబుల్ పరిహారాన్ని చెల్లించడం కొనసాగించింది. డిసెంబర్ 31 ముగిసిన త్రైమాసికానికి సంబంధించి నూరుశాతం త్రైమాసిక వేరియబుల్ పే అవుట్‌ను ఫిబ్రవరి జీతాలతో కలిపి పంపిణీ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. అంతకు ముందు రెండు త్రైమాసికాల్లో 90 శాతానికి పైగా చెల్లింపులు జరిగాయి. మార్కెట్ పరిస్థితులు మెరుగుపడే వరకు ఎంట్రీ లెవల్స్, ఫ్రెషర్స్ కు పరిమితంగా ఉండొచ్చు.

# రైతులకు త్వరలో విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తాం





**అమరావతి, ఫిబ్రవరి 14:** రాష్ట్ర అభివృద్ధిలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మూడో సారి వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్న ఆయన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నుముక అని అభివర్ణించారు. ఏపీ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది, ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని ప్రకటించింది. ప్రతీ రైతుకు మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చింది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్ ను మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేత మవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. ఏపీ వ్యవసాయ బడ్జెట్ రూ.53,752 కోట్లు గా మంత్రి ప్రతిపాదించారు. రైతు సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సాధారణ బడ్జెట్ ను ప్రతిపాదించిన తరువాత అచ్చెన్నాయుడు వ్యవసాయ – అనుబంధ రంగాల కేటాయింపులను వివరించారు. అందులో భాగంగా ధాన్యం సేకరణకు సంబంధించి రూ.1,674 కోట్ల బకాయిలు చెల్లింపు చేసినట్లు వెల్లడించారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు, భూ సారాన్ని అంచనా వేయడానికి 6 లక్షల భూ సార పరీక్ష పత్రాల అందజేస్తున్నామని వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందిస్తున్నారు. 80 శాతం రాయితీ కింద రూ.90.4 కోట్లతో 1,130 డ్రోన్ కేంద్రాలు, గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా, పంటలను కాపాడేందుకు రైతులకు అన్నివిధాలుగా సాయం చేస్తామని ప్రకటించారు. సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం గా మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. 2026–27లో రూ.6,600 కోట్లు పీఎం కిసాన్ కోసం కేటాయించగా, ఇప్పుడు కొంత మేర పెంచారు. రాష్ట్ర ఆర్థిక రంగానికి మూల స్తంభంగా వ్యవసాయం నిలిచిందన్నారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం గా చెప్పారు. 11 వ్యవసాయ పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని, 24 గంటల్లో 9 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేసామని వివరించారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షం సాధ్యం అవుతుందని చెప్పారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

బడ్జెట్ ముఖ్యాంశాలు: ప్రాధాన్యత: రాష్ట్ర జనాభాలో 62 శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాల పైనే ఆధారపడి ఉన్నారని మంత్రి గుర్తు చేశారు.

భవిష్యత్తు ప్రణాళిక: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనతో పాటు, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటల సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య: రైతులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో, త్వరలో వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూనిక్యూ ఐడి) ఇవ్వనున్నట్లు మంత్రి ప్రకటించారు.

సాంకేతికత: వాతావరణ మార్పుల పై రైతులకు ముందస్తు హెచ్చరికలు పంపడం ద్వారా పంట నష్టాన్ని నివారించేందుకు సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు ఆయన వివరించారు.

# ఎల్లుండి అమరావతికి బిల్‌గేట్స్..

హెల్త్‌కేర్ రంగంలో 'గేమ్ ఛేంజర్ సీఎం చంద్రబాబు



**అమరావతి, ఫిబ్రవరి 14:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ సోమవారం (ఫిబ్రవరి 16) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు. ఎల్లుండి అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నారు. బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ ఌ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సంజీవని పథకం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2025 లో ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత ప్రజా ఆరోగ్య కార్యక్రమం. ఇది రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడం, ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ రికార్డులు, ముందస్తు రోగ నిర్ధారణ, ఉచిత, సులభ వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సంజీవని పథకం కింద ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్, డిజిటల్ హెల్త్ కార్డ్ ఇస్తారు. ఇందులో వైద్య పరీక్షలు, చికిత్స చరిత్ర, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, వ్యాక్సినేషన్ రికార్డులు స్టోర్ అవుతాయి. మొబైల్ ఫోన్ ద్వారా డాక్టర్ అపాయింట్ మెంట్లు బుక్ చేసుకోవచ్చు. క్యాష్‌లెస్, పేపర్‌లెస్ మాత్రమే కాకుండా తక్షణ సాయం అందుతుంది. ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స (యూనివర్సల్ హెల్త్ కవరేజ్). అవసరమైతే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కోసం రూ.25 లక్షల వరకు సాయం. ముందుగానే రోగాలను గుర్తించడం. ఉదాహరణకు 30 ఏళ్లు దాటిన వారికి, హై–రిస్క్ కేసులకు స్క్రీనింగ్. రాష్ట్ర వ్యాప్తంగా 72.73 లక్షల మందికి 42 రకాల వైద్య పరీక్షలు (రక్త పరీక్షలు, డయాబెటిస్, బీపీ, గుండె సంబంధిత వంటివి) చేస్తారు. ఏఐ–ఆధారిత స్క్రీనింగ్, పర్సనలైజ్డ్ మెడిసిన్ కార్యక్రమాన్ని బిల్ ఌ మెలిండా గేట్స్ ఫౌండేషన్, టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) సహకారంతో అమలు చేస్తున్నారు. ఇది ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ హెల్త్ సర్వీసెస్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది. అమరావతితో సంబంధం.. అమరావతి రాజధాని ప్రాంతంగా ఉండటంతో సంజీవని పథకం ఇక్కడ ప్రధానంగా అమలు చేయాలని చూస్తున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలు అమరావతిలో ఫోకస్ చేస్తున్నారు. బిల్ గేట్స్ తన పర్యటనలో (ఫిబ్రవరి 16) అమరావతికి వచ్చి ఈ పథకం పై చర్చలు జరుపుతారు. ఇది అమరావతిని హెల్త్‌కేర్ ఌ టెక్నాలజీ హబ్‌గా మార్చే భాగంగా చూస్తున్నారు. మొదటి పైలట్ ప్రోగ్రాం కుప్పం నియోజకవర్గం (చిత్తూరు జిల్లా)లో విజయవంతంగా ప్రారంభ మైంది. తర్వాత 2026 జనవరి నుంచి చిత్తూరు జిల్లా మొత్తం అమల్లోకి తెచ్చారు. 2026 లో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా అమలు చేస్తారు. జూలై 2026 నాటికి లక్షల మంది స్క్రీనింగ్ పూర్తి చేసి, ఆరోగ్య భద్రతను బలోపేతం చేయాలనేది ఈ పథకం లక్ష్యం. ఈ పథకం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటు లోకి తెచ్చే గేమ్ ఛేంజర్ గా చెబుతున్నారు.

# దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలి

– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరిన వంశీకృష్ణ శ్రీనివాస్



**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** 39 వార్డు జనసేన అధ్యక్షులు మైలపల్లి చిన్న కుమారునికి 8 లక్షలు ఇది వరకే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేయించగా మరొక నాలుగు లక్షల ఇవాళ సీఎం కలిసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్. దక్షిణ నియోజకవర్గాన్ని అధునాతన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. శనివారం ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల జీవన స్థితిగతుల గురించి చర్చించారు. విశాఖ లోనే తొలి సిటీగా పాత నగరం పేరుగాంచిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలియజేశారు. నియోజవర్గంలో కాలుష్యం ఇతర అంశాల పై చర్చించారు. ఎంతో మంది కుటుంబాలు దక్షిణ నియోజకవర్గం దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నాయని, వారికి మరింత పురోగతి సాధించేలా సహకరించాల్సిన అవసరం ఉందని కోరారు. ఇటీవల కాలంలో 39 వార్డు జనసేన అధ్యక్షులు మైలపల్లి చిన్న కుమారుని జితేంద్ర కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 8 లక్షలు మంజూరు చేయగా, మరల ఎమ్మెల్యే స్వయంగా కలసి నాలుగు లక్షలు మంజూరు చేయించడం జరిగిందని, అయితే వైద్య సహాయానికి మరింత తోడ్పాటు అవసరం అవుతుందని వైద్యులు చెప్పారని ముఖ్యమంత్రి తెలియజేశారు. దీని పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి తక్షణమే సీఎం సహాయనిది ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారన్నారు. దీంతో ఆ కుటుంబానికి దాదాపు పన్నెండు లక్షలు సీఎం సహాయనిది ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలు విషయాల పై వినతి పత్రం అందజేయగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలియజేశారు.

# అస్సాం హైవే మీద మోదీ విమానం ల్యాండింగ్








**అస్సాం :** చైనా సరిహద్దుల్లోని భారత్ లోని ఈశాన్య రాష్ట్రం అస్సాం. వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ)కి అత్యంత సమీపంలో ఉంటుంది. అత్యంత సున్నిత మైన ఈ ప్రాంతంలో ఈశాన్య రాష్ట్రాల్ని కలిపే జాతీయ రహదారి ఉంది. దీని పై ఇవాళ ప్రధాని మోదీ ప్రయాణించిన సీ–130 జే యుద్ధ విమానం ల్యాండ్ తో ఈ రహదారి రన్ వేను ప్రధాని ప్రారంభించారు. రహదారి పై యుద్ధ విమానం ల్యాండ్ అవ్వగానే ఒక్కసారిగా జనం కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. ప్రధాని మోదీ శనివారం అస్సాం లోని మోరాన్ లో ఉన్న హైవే మీద సీ–13 జే యుద్ధ విమానంలో అత్యవసర ల్యాండింగ్ అయ్యారు. ఇక్కడ యుద్ధ అవసరాల కోసం జాతీయ రహదారిని కాస్తా రన్ వేగా మార్చారు. అత్యవసర పరిస్థితుల్లో యుద్ధ విమానాలు ఇక్కడ ల్యాండ్ అయ్యేందుకు వీలుగా ఈ ఏర్పాటు చేశారు. దీన్ని ప్రారభించేందుకు ఇవాళ ప్రధాని మోదీ అక్కడికి వెళ్లారు. ఈశాన్య భారత దేశంలో నిర్మించిన తొలి అత్యవసర విమాన ల్యాండింగ్ ఫెసిలిటీ ఇది. సవాలుతో కూడిన పరిస్థితుల్లో రెస్క్యూ, రిలీఫ్ కార్యకలాపాలను సకాలంలో మోహరించడానికి వీలుగా అత్యవసర ప్రతిస్పందనకు ఈ సౌకర్యం చాలా ముఖ్యమైనదని ప్రధాని మోదీ ఎక్స్ లో తెలిపారు. దేశ వ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల్లో సాధారణ విమానాశ్రయాలు, ఎయిర్ స్ట్రిప్ ల మీద శత్రువులు దాడి చేస్తే, ప్రత్యామ్నాయంగా మన యుద్ధ విమానాలు ల్యాండ్ అయ్యేందుకు వీలుగా ఇలా ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీలను ఆర్మీ నిర్మిస్తోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న హైవేలనే ఇలా ఎయిర్ స్ట్రిప్ లుగా మారుస్తోంది. సాధారణ పరిస్థితుల్లో ఇవి హైవేలుగా ఉపయోగపడతాయి. అత్యవసర పరిస్థితుల్లో మాత్రం యుద్ధ విమానాలకు పనికొస్తాయి.

# శరవేగంగా ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ ఏర్పాట్లు





**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** ఉత్తరాంధ్ర లో మరో తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈనెల 27వ తేదీన జరిగే శ్రీవేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు శర వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు భక్తుల స్నానాల నిమిత్తం బందరు సరస్సు( పుష్కరిణి) సుబ్రపరిచి, జల్లు స్నానం ఏర్పాటు చేయడం, అలాగే స్వామివారి ఆలయానికి ఎదురుగా గతంలో కంటే పెద్దగా జర్మన్ షెడ్ నిర్మించి క్యూ లైన్ లో ఉన్నటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం నక్కపల్లి పిఎసిఎస్ చైర్పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి, స్థానిక సర్పంచ్ ప్రగడ వీరబాబు కలసి స్వామివారి తిరువీధి సేవలు నిర్వహించే మాడవీధులు శుభ్రపరచడం, స్వామివారి కళ్యాణం ఏకాదశి రోజున మధ్యాహ్నం పెద్ద ఎత్తున జరిగే అన్నదాన కార్యక్రమానికి సంబంధించి టెంట్లు ఏర్పాటు వంటి ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయం వద్ద భారీ ఎత్తున విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలంకరణ చేపట్టడం వంటి అంశాలపై దానికి నాయకులు, ఆలయ సిబ్బంది చర్చించారు. ముఖ్యంగా మహిళా భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆలయ సివిల్ ఏఈ శివరామరాజు కు తెలియజేసారు. ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీనివాసరావు, కొంకిపూడి దొరబాబు, టిడిపి యూత్ నాయకులు కొప్పిశెట్టి వాసు, తోలేటి శ్రీనివాస్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన యార్లగడ్డ



**గన్నవరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం చివరి శ్వాస వరకు అంకితభావంతో పనిచేసిన యానమదల వెంకయ్యరావు మరణం పార్టీకి, మల్లవల్లి గ్రామానికి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా సొంత ప్రయోజనాలను ఆశించకుండా, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మల్లవల్లి గ్రామ అభివృద్ధికి వెంకయ్యారావు చేసిన కృషి మరువలేనిదన్నారు. అనారోగ్య కారణాల చేత ఆయన మరణించటం బాధాకరమని అన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుందని ఇందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.7.5 లక్షల రూపాయల చెక్కును విజయవాడ లోని తన కార్యాలయంలో వెంకయ్యరావు తనయుడు యనమదల గీతా రామ్ కు ఎమ్మెల్యే యార్లగడ్డ అందజేశారు. తమ తండ్రి ముప్పై ఏళ్ళు గా తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారని ఆయన గుర్తు చేశారు. క్యాన్సర్ తో బాధపడుతూ తుది శ్వాస విడిచారాని అన్నారు. పార్టీ కోసం చేసిన కృషిని ఎమ్మెల్యే యార్లగడ్డ గుర్తించారని తన తండ్రి మరణించిన సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచారన్నారు. నేడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 7.5 లక్షల రూపాయల చెక్కును అందచేసి భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బడ్జెట్- పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



**పెందుర్తి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14**: రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమం సమపాలల్లో ప్రాధాన్యత ఇస్తూ ప్రవేశపెట్టిన ప్రజా బడ్జెట్ అని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిచ్చేదిగా ఈ బడ్జెట్ ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అనుభవం కలిగిన ముఖ్యమంత్రి, బలమైన ప్రభుత్వంలో పనిచేసే మంత్రి బడ్జెట్ ప్రవేశపెడితే ఎలా ఉంటుందో మరొకసారి నిరూపించారని ఆయన అన్నారు. బడ్జెట్ అనేది కేవలం ఈ రాష్ట్రానికి వచ్చిన ఆదాయము, ఖర్చులను లెక్కలు చెప్పేదిగా కాకుండా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేదిగా ఉండాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం సృష్టించి ఖజానా ఖాళీ చేస్తే, ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి గట్టే ఎక్కించి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ రూపొందించబడిందని ఆయన అన్నారు. ఇది ప్రజా బడ్జెట్ అని రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపడం ఖాయమని ఆయన అన్నారు.

## రాయలసీమ స్థితిగతులను మార్చే రాష్ట్ర బడ్జెట్

పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** రాష్ట్ర కూటమి ప్రభుత్వంలో, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాయలసీమ స్థితిగతులను మార్చే బడ్జెట్ అని కొనియాడారు. ముఖ్యంగా రాయలసీమను కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు సుమారు 30 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించడం ఎంతో అభినందనీయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్లో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. అంతే కాకుండా వ్యవసాయానికి 12,172 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి 6.600 కోట్లు, హార్టికల్చర్ కు 1,123 కోట్లు, పశుసంవర్ధక 1,121 కోట్లు కేటాయించడం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమానికి 20,644 కోట్లు, ఎస్టి సంక్షేమానికి 9,190 కోట్లు, బీసీ సంక్షేమానికి 51,021 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 690 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి 4,582 కోట్లు, తల్లికి వందనం 9,668 కోట్లు, జల జీవన్ మిషన్ కు 4,000 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు 4,000 కోట్లు, గృహ నిర్మాణానికి 5,451 కోట్లు, దీపం–2 కింద 2,601 కోట్లు, గ్రామీణాభివృద్ధి కి రూ2,2941 కోట్లు, ఎన్టీఆర్ భరోసా సామాజిక సంక్షేమానికి 27,719 కోట్లు, విభిజీ రామ్ జీ ఉపాధి పథకానికి 8,365 కోట్లు, విద్యుత్ కు రూ13,934 కోట్లు కేటాయించి సామాజిక న్యాయానికి సంక్షేమానికి ఈ బడ్జెట్ లో పెద్ద పీటవేశారని తెలిపారు. ఈ బడ్జెట్ రూపకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచన మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీసుకొచ్చిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

# శంకరవిలాస్ బ్రిడ్జి ప్రధాన వంతెన తొలగింపు పనులు పూర్తి
















**గుంటూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** రైల్వే ట్రాక్ పై శంకరవిలాస్ బ్రిడ్జి ప్రధాన వంతెన తొలగింపు పనులు విజయవంతం కావడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్, కార్మికులను గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ మనం ఎన్ని కష్టపడి పని చేసినా, కొన్ని పనులు మాత్రం జీవితంలో సంతృప్తిని కలిగిస్తాయి. అలాంటి పనుల్లో ఈ శంకర్ విలాస్ డెమోలిష్ పనులు ఒకటి. ఈ నిర్మాణాల తొలగింపులలో ఏ చిన్న తప్పు జరిగిన ఎన్నో ఇబ్బందులు కలిగేవి. కానీ ఎక్కడా, ఎలాంటి సమస్య ఎదురు కాకుండా, చాలా జాగ్రత్తగా ఈ పనులు పూర్తి చేయగలిగినందుకు చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వ వ్యవస్థలను సరైన పద్ధతిలో సమన్వయపరచుకుంటే ఎంత అద్భుతంగా పనిచేయవచ్చు అనేందుకు ఇది ఒక చక్కటి కేస్ స్టడీగా ఉండబోతుంది. 30 రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలి అన్న లక్ష్యంతో మొదలుపెట్టగా, రికార్డు స్థాయిలో కేవలం 21 – 22 రోజుల్లో పూర్తి చేయడం నిజంగా గుర్తుండిపోయే అంశం. ఇలాంటి అపురూప జ్ఞాపకాలను అందించిన అనురు గ్రూప్స్, యాక్ట్ డిజైన్స్ ఃఆ సొల్యూషన్స్ వారికి, సిబ్బందికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని, కార్మికులను సన్మానించు కోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎం సుదేశ్నా సేన్, అడిషనల్ డిఆర్ఎం రమేష్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కోఆర్డినేషన్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశ్వనాథ్, స్టేషన్ మాస్టర్ నాగేశ్వర రావు, లక్ష్మీ ఇన్ఫ్రా కాంట్రాక్టర్, సిబ్బంది, డెమోలిసింగ్ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఆత్మీయ విందులో కుటుంబ సభ్యులతో పాల్గొన్న జిల్లా నాయకులు








**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఉత్తరాంధ్ర కూటమి పార్లమెంట్, శాసనసభ్యులు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ గ ఉండవల్లి నివాసంలో అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సిగ్మెంట్ కి సంబంధించి కూటమి ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల ఆత్మీయ విందు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, శాసనసభ సభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, కె ఎస్ ఎన్ రాజుగారు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.













# బలివే ఏర్పాట్లను పర్యవేక్షించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే పుణ్యక్షేత్రం వద్ద జరుగుతున్న శివరాత్రి ఏర్పాట్లను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శనివారం సాయంత్రం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం భక్తుల కోసం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత చెరకు రసం, చిన్న పిల్లలకు పాలు పంపిణీ, పులిహోర, చక్రపొంగలి, అల్పాహార పంపిణీ స్టాల్ ను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సందర్శించారు. ఎక్కడ కూడా భక్తుల రద్దీ ఏర్పడ కుండా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను నిర్వహించాలని సూచించారు.









# ఘనంగా దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి, నిరాడంబరతకు మారుపేరు దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ?కశింకోట ఎస్.హెచ్.ఓ స్వామి నాయుడు సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, వుమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రిగా సంజీవయ్య చిరస్మరణీయులు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిది.

1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా పెద్దపాడులో జన్మించిన ఆయన, రాజకీయాల్లోనే కాకుండా సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించారు. సమాజం కోసం అంకితభావంతో పనిచేసిన ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవడం మనందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 22 న జరిగే చలో మంగళగిరి చేనేత గర్జనను విజయవంతం చేద్దాం.

- చేనేత మాస్టర్ వివర్స్, చేనేత కార్మిక సంఘాలు
- కలసికట్టుగా ఉద్యమిద్దాం - హక్కులను సాదించు కుందాం.




**సోమందేపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** చేనేతలు ఐక్యంగా ఉద్యమించి హక్కుల ను సాదించుకునేందుకు ఫిబ్రవరి 22 న మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేతల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన చలో మంగళగిరి చేనేత గర్జనలో ప్రతి ఒక్కరూ పాల్గొని, పాలకులకు చేనేతల కళాకారుల వాణిని వినిపించాలని చేనేత ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్ర మైన సోమందేపల్లి లోని ఎన్టీఆర్ సర్కిల్ నందు చేనేత ఐక్య సంఘాలు, శనివారం చేనేత నాయకులు మాస్టర్ వీవర్స్, చేనేతకార్మికులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేతల న్యాయ మైన డిమాండ్ల సాధన కై, చలో మంగళగిరి చేనేత గర్జన గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగన ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో విదేశీ వస్త్ర బహిష్కరణ స్వదేశీ వస్త్రాలను ధరించండి ఉద్యమించడం జరిగిందన్నారు. భారతదేశంలో రెండవ పెద్ద పరిశ్రమగా గుర్తింపు పొందిన చేనేత పరిశ్రమ పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంబించడంతో పరిశ్రమ రోజురోజుకు సంక్షోభంలో కోరుకుపోతూ కార్మికులకు ఉపాధి కరువు అవుతుందని చేనేత పరిశ్రమను రక్షించుకునేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు శీలా. నారాయణస్వామి మాట్లాడుతూ మంగళగిరిలో జరుగనున్న చేనేత గర్జనను సోమందేపల్లి నుంచి చేనేత కార్మికులు. మాస్టర్ రివర్స్ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని, పాలకులకు కనువిప్పు కలిగించాలని, పాలక ప్రభుత్వం ఎన్నికల్లో చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నేతలను మోసం చేసిందని ఆరోపించారు. చేనేత పరిశ్రమను రక్షించుకునేందుకు, కార్మికుల న్యాయ మైన డిమాండ్ల సాధన కోసం చేనేత గర్జనను విజయవంతం చేయాలని కోరారు. పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కుల్ని సాధించుకోవడంతోపాటు వృత్తిని రక్షించుకోగలుగుతారని కార్మికుల నిర్వహించే పోరాటాలకు తన సహకారం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ముఖ్యమంత్రి గత సంవత్సరం ఆగస్టులో ప్రకటించిన నేతన్న భరోసా ఏడాదికి 25,000/-ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికునికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వాలని, ప్రతి చేనేత కార్మికులకి 3 సెండ్ల స్థలం లో వర్క్ షెడ్, ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో చేనేత మాస్టర్ వీవర్స్ పామిశెట్టి ఈశ్వరయ్య, దాసరి నారాయణస్వామి, చేనేత కార్మికులు మామిళ్ళ శ్రీనివాసులు, గుడిపల్లి వెంకటేశులు, బెస్త కిష్టప్ప, దాసరి సుధాకర్, కురబశ్రీనివాసులు, సాయి నగర్ కాసిం, బెస్త వెంకటేశులు, మహిళా చేనేత కార్మికులు రంగన్న జయమ్మ, కోనమ్మ, అంజనమ్మ గంగమ్మ పాల్గొన్నారు.

# జీడిఎస్ సమ్మేళనం కార్యక్రమ ఏర్పాట్ల పై పెమ్మసాని సమీక్ష

దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.





**గుంటూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 14**: ఫిబ్రవరి 22 వ తేదీ న నారాకోడూరు గ్రామంలో నిర్వహించబోవు జీడిఎస్ సమ్మేళనం కార్యక్రమ ఏర్పాట్ల పై కలెక్టర్ తమీం అన్సరియా తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కలెక్టరేట్ లోని సమావేశపు హాల్లో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి, ఈశాన్య ప్రాంత అభివృద్ధి (డోనర్) శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ఈ నెల 22 వ తేదీన గుంటూరుకు రాబోతున్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా భారత్ నెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన నిధులకు సంబంధించి ముఖ్యమంత్రి తో ఎంఓయూ చేసుకుంటారు. పోస్టల్ ఉద్యోగులను మోటివేట్ చేసే విధంగా బాగా పనిచేసిన వారిని సత్కరించే విధంగా పోస్ట్ ఆఫీస్ అభివృద్ధిని అందరికీ తెలియజేసేలా ఒక కార్యక్రమం చేయబోతున్నాము. సుమారు 9 వేల మంది పోస్టల్ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. మూడు గ్రామాలను కలిపి సమృద్ధి విలేజ్ అనే ఒక కొత్త కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించబోతున్నాము. అందులో ఒక గ్రామంగా చేబ్రోలు మండలంలోని నారాకోడూరు గ్రామాన్ని ఎంచుకున్నాము. ఈ కార్యక్రమం ద్వారా నారాకోడూరు గ్రామానికి కొన్ని ఉపయోగాలు అందబోతున్నాయి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్నవి కాకుండా మరికొన్ని వైద్య సేవలు ఏఐ ద్వారా మరికొన్ని సేవలు అందించే అవకాశం ఉంటుందని పెమ్మసాని తెలియజేసారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీ వాత్సవ, డిఆర్ఓ ఖాజావలి, సీపీఎంజి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వడ్లపూడి బస్సు స్టాప్ లో అన్ని బస్సులు ఆపాలి..

- డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్)




**గాజువాక, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** నియోజకవర్గం 87 వ వార్డ్ పరిధి వడ్లపూడి హైవే లో ఉన్న రిక్వెస్ట్ బస్ స్టాప్ ను పర్మనెంట్ బస్టాప్ గా చేయాలని రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) కూర్మన్నపాలెం బస్ డిపో మేనేజర్ కేకే రావు ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వడ్లపూడి 87 వ వార్డు ప్రాంతంలో సుమారు ముప్పై వేల మంది జనాభా నివసిస్తున్నారని, వారిలో విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు ప్రతిరోజు ఆర్టీసీ బస్ లను వినియోగించి ప్రయాణిస్తున్నారని, ముఖ్యంగా వడ్లపూడిలో భవిత స్కూల్ (మానసిక అంగవైకల్య విద్యార్థుల ) తల్లి దండ్రులు విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వస్తున్న వారు ఆర్టీసీని వినియోగించడం జరుగుతుందని, ఇక్కడ బస్సులు ఆపకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని వడ్లపూడిలో ప్రతి బస్సు ఆగేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు, కణితి ఈశ్వరరావు, గండేపల్లి రాము, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, అప్పలనాయుడు, బోండా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబికను దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ దంపతులు



**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి ని దేవస్థానంలో శనివారం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బంగారం మార్కెట్ లో ఊగిసలాట



**బిజినెస్ డెస్క్:** బంగారం మార్కెట్ లో ఈ మధ్య గట్టిగా ఊగిసలాట కనిపిస్తోంది. ఒకవైపు డాలర్ బలం పెరగడం, మరోవైపు అమెరికా ఆర్థిక గణాంకాల ప్రభావం, ఈ రెండు అంశాలు కలిసి గోల్డ్ ధరల పై ఒత్తిడి తీసుకొచ్చాయి. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు పెరిగితే బంగారం సురక్షిత పెట్టుబడిగా పరుగులు తీస్తుంది. కానీ ఇటీవల కొంత స్థిరత్వం కనిపించడంతో పెట్టుబడిదారులు మళ్లీ డాలర్ ఆధారిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా బంగారం ధరలు కాస్త దిగివచ్చాయి. ఫిబ్రవరి 13 న అంతర్జాతీయ మార్కెట్‌లో కామిక్స్ వద్ద గోల్డ్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఔన్సుకు 5,089 డాలర్ల వద్ద ఉన్న ధర 4,911 డాలర్ల వరకు క్షీణించింది. ఆ తరువాత కొంత కోలుకుని సుమారు 5,006 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గత ముగింపు ధరతో పోలిస్తే దాదాపు 1 శాతానికి పైగా మార్పు నమోదైంది. దేశీయంగా మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజి అఫ్ ఇండియా (మాక్స్)లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,579 వద్ద ప్రారంభమైంది. ఇది మునుపటి ముగింపుతో పోలిస్తే స్వల్ప పెరుగుదల. అయితే అంతకు ముందు సెషన్‌లో ధరలు గణనీయంగా పడిపోయి రూ.1,52,300 వద్ద ముగిశాయి. అంతర్జాతీయ బులియన్, జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకటించిన రేటు ప్రకారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,55,650గా ఉంది. ఇది గత 24 గంటల రేటుతో పోలిస్తే తగ్గుదలనే సూచిస్తోంది. గోల్డ్ రేటు పై ప్రభావాలు, కరెన్సీ మార్కెట్ వైపు చూస్తే డాలర్ ఇండెక్స్ 96.82 స్థాయిల వద్ద నిలకడగా ఉంది. రూపాయి స్వల్పంగా బలపడుతూ 90.57 వద్ద ట్రేడవుతోంది. అమెరికా వ్యవసాయేతర పేరోల్స్ డేటా అంచనాలకంటే మెరుగ్గా రావడంతో ఫెడరల్ రిజర్వు త్వరగా వడ్డీ రేట్లు తగ్గించే అవకాశాలు తగ్గినట్లు మార్కెట్ భావిస్తోంది. ఇదే బులియన్ మార్కెట్ పై ఒత్తిడికి కారణమైంది. జతీన్ త్రివేది విశ్లేషణ ప్రకారం ఎల్కేపి సెక్యూరిటీస్ కమోడిటీ ఒ కరెన్సీ విభాగం వైస్ ప్రెసిడెంట్ జతీన్ త్రివేది విశ్లేషణ ప్రకారం, సాంకేతికంగా చూస్తే కామెక్స్ గోల్డ్‌కు 5,025 డాలర్ల వద్ద మద్దతు, 5,090--5,110 డాలర్ల మధ్య నిరోధ స్థాయి ఉంది. మాక్స్ లో రూ.1,56,000 కీలక మద్దతు కాగా, రూ.1,60,000 ప్రధాన నిరోధ స్థాయిగా భావిస్తున్నారు. ద్రవ్యోల్బణ గణాంకాలు.. ఇప్పుడు మార్కెట్ దృష్టి మొత్తం అమెరికా సిపిఐ డేటా పైనే ఉంది. ద్రవ్యోల్బణ గణాంకాలు ఎలా వస్తాయన్నదే గోల్డ్ ధరల తదుపరి దిశను నిర్ణయించవచ్చు. జనవరిలో అమెరికాలో నిరుద్యోగిత రేటు 4.3 శాతానికి తగ్గడం కార్మిక మార్కెట్ బలాన్ని సూచిస్తోంది. అయితే గత గణాంకాల్లో సవరణలు ఉండటంతో కొంత అనిశ్చితి కొనసాగుతోంది. మొత్తానికి, బంగారం ధరలు ప్రస్తుతం అంతర్జాతీయ డేటా, డాలర్ బలం, ఫెడరల్ రిజర్వ్ విధానాల పై ఆధారపడి కదులుతున్నాయి. పెట్టుబడిదారులు దీర్ఘకాల దృష్టితో, మద్దతు, నిరోధ స్థాయిలను పరిగణన లోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు శివాలయాల్లో భారీ ఏర్పాట్లు



**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలలో భారీ ఏర్పాట్లు చేశారు. మండలంలో ఉపమాక, చినదొడ్డిగల్లు, గొడిచర్ల, కాగిత, పాటిమీద తదితర గ్రామాల్లో ఉన్న శివాలయాలను శివరాత్రి మహోత్సవాలకు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయాలకు వచ్చే భక్తులు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్లో భారీకేడ్లు ఏర్పాటు చేశారు. ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక భువనేశ్వరి దేవి సమేత శ్రీ లక్ష్మణేశ్వరస్వామి ఆలయానికి స్థానికులతో పాటు మండల నలుమూలల నుండి భారీ ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఆలయంలో ఆదివారం రాత్రి 9 గంటల నుండి లింగోద్భవ సమయం 12 గంటల వరకు స్వామివారికి అర్చనలు అభిషేకాలు జరుగుతాయని ఆలయ అర్చకులు మహేష్ తెలిపారు. స్వామివారి మొదటి అభిషేకం ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. పంచ గ్రహ కూటమి 120 సంవత్సరాల తర్వాత వచ్చే మహాశివరాత్రి కావడంతో ఎంతో విశిష్టత ఉందన్నారు. భక్తులు శివాలయాల్లోనే జాగరణ చేస్తే మరింత పుణ్యఫలం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. మహాశివరాత్రి ని పురస్కరించుకుని పలు శివాలయాల్లో శివ కళ్యాణం,అన్న సమారాధన నిర్వహిస్తున్నారు.

# నేడు బాల పేరంటాలు లక్ష్మీ అమ్మ తల్లి 49 వ తీర్థ మహోత్సవము



**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే. అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామంలో వెలిసియున్న బాల పేరంటాలు లక్ష్మీ అమ్మ తల్లి 49 వ తీర్థ మహోత్సవము నేడు ఆదివారం అతి వైభోగం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. లక్ష్మీఅమ్మ నీ నామం బ్రహ్మానందం– నీ నామం విన్నవారికి పరమానందం, నీ పలుకులు ఉన్నవారికి నిత్యానందం అను మృదు మధుర నామముతో ప్రతిరోజు భజన కార్యక్రమం జరుగును. ఆదివారం ఉదయం 6 గంటల నుండి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగును. సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ రేలా– రే-రేలా మ్యూజికల్ నైట్ ప్రోగ్రామ్స్ కూడా ఉంటాయని తెలియజేశారు. సోమవారం నుండి, తేదీ 17 మంగళవారం వరకు సాయంత్రం 5 గంటల నుండి గ్రామ స్థాయి షటిల్ పోటీలు నిర్వహించబడును. సాయంత్రం 4 గంటల నుంచి ముగ్గులు పోటీలు నిర్వహించబడును. అలాగే సాయంత్రం 7 గంటల నుంచి అమ్మవారి గుడి వద్ద దీపారాధన కార్యక్రమం జరగబడును. అదే రోజు రాత్రి 9 గంటల నుంచి భారీ ఎత్తున బాణాసంచా వేడుక జరగబడును.

# ఘనంగా దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలు




విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.

**విజయనగరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** భారతదేశం ప్రజాస్వామ్య చరిత్రలో అజరామర మైన స్థానాన్ని సంపాదించిన మహనీయుడు, సమానత్వ స్ఫూర్తికి ప్రతీక, ప్రజాసేవకు మారుపేరైన దామోదరం సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఫిబ్రవరి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి, తన ప్రతిభా సామర్థ్యాలతో ఉన్నత స్థానాలకు ఎదిగిన దామోదరం సంజీవయ్య, ప్రజాసేవకుడిగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అడ్డంకులు ఆయనను వెనక్కి నెట్టలేకపోయాయని, చదువు పట్ల ఆసక్తి, సామాజిక చైతన్యం పట్ల నిబద్ధత ఆయనలో చిన్న వయసులోనే పెంపొందాయన్నారు. విద్యాభ్యాసంలో ప్రతిభ కనబరచి ఉన్నత విద్యను అభ్యసించి, విద్యే మార్పుకు మార్గమని నమ్మిన ఆయన, యువతకు చదువు ద్వారా ఎదగాలని ఎల్లప్పుడూ ప్రేరణనిచ్చేవారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన తొలి దళిత నాయకుడిగా ఆయన చరిత్ర సృష్టించారని, నిష్కళంకత, నిజాయితీ, వినయం -- ఇవే ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే లక్షణాలని అన్నారు.అధికారం ఆయనను మార్చలేకపోయింది, ఆయన అధికారం ద్వారా సమాజాన్ని మార్చాలనే సంకల్పంతో పనిచేశారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించడం ఆయన ప్రత్యేకతని, సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించడంలో ఆయన చూపిన నిబద్ధత, నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని జిల్లా ఎస్పీ అన్నారు.

# అంగన్వాడీ సెంటర్లో సమస్యల పరిష్కారానికి సర్పంచ్ హామీ.



**చింతకాని పెన్ సత్తా, ఫిబ్రవరి 14:ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని జగన్నాథపురం లోని ఉన్న అంగన్వాడీ కేంద్రంని సూపర్వైజర్ విజయలక్ష్మి గారు శనివారం సందర్శించారు. అనంతరం గత కొంత కాలంగా పాత భవనం లో స్లాబ్ కు పెచ్చులు, ఇతర సమస్యలు పై సూపర్వైజర్ విజయ లక్ష్మి గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న గారి వినతి పత్రం అందించారు.వారు సానుకూలంగా స్పందించి అంగన్వాడి భవనాన్ని మరమ్మత్తులు చేపిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం విజయలక్ష్మి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పాలు, గుడ్లు, పిల్లలు పలు అంశాలపై గ్రామ సర్పంచ్ కి వివరించారు.

ఈ కార్యక్రమంలో... అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ, ఆయా యరామల పద్మ, తాళ్ళూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ పర్యావరణ పరి రక్షణ దినోత్సవమే

- ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి
- పర్యావరణ పరిరక్షణ అందరి మన బాధ్యత
- ఎన్ రామచంద్ర రావు, డి ఎఫ్ ఒ, కాకినాడ జిల్లా

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** ప్రతి రోజూ పర్యావరణ పరి రక్షణ దినోత్సవమే అని కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి ఎన్ రామచంద్ర రావు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం అటవీ శాఖ కార్యాలయంలో ఆదిత్య విద్యా సంస్థ, ఆల్ ఈజ్ వెల్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నేతృత్వంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాల కాలమానిని జిల్లా అటవీ శాఖ అధికారి ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని లేకుంటే పెను నష్టం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. ఈ కాలమానిని వినియోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని అన్నారు. పర్యావరణ పరి రక్షణ మన అందరి బాధ్యత అని వివరించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్డ్స్ మేన్ కె మృత్యుంజయ రావు, ఆల్ ఈజ్ వెల్ ప్రతినిధి కిషోర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సోషల్ వర్కర్స్ ఒ కిషోర్, శ్రీను, గ్రీన్ క్లైమేట్ వాలంటీర్ జె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.







# ఏ జి ఐ గ్లాస్ కంపెనీ సౌజన్యంతో పైల్వాన్ పురం గ్రామ ప్రజలకు ఉచిత హెల్త్ శిబిరం.

- ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బద్దం కరుణ పవన్ కుమార్.









**వలిగొండ మండలం పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో.

ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ సౌజన్యంతో గ్రామ సర్పంచ్ బద్దం కరుణ పవన్ కుమార్ సమక్షంలో గ్రామ ప్రజలకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయించినారు.

గ్రామ సర్పంచి ప్రారంభించి మీడియా ద్వారా మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ శిబిరంను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని.

ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏజిఐ ఫ్యాక్టరీ వాళ్ళు ఇంకాఏర్పాటు చేయాలని కంపెనీ సంస్థను అభినందించినారు.

ఈరోజు హెల్త్ క్యాంపులో బిపి షుగర్ టెస్టులు పరీక్షలు నిర్వహించి టాబ్లెట్స్ అందించబడునని ఎంబిబిఎస్ డాక్టర్ సమక్షంలో జరుగునని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరినారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లపు శ్రీకాంత్ మాజీ ఎంపీటీసీ వనగంటి రమేష్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషాబాద్ కృష్ణారెడ్డి ఎలిమినేటి ప్రభాకర్ రెడ్డి కళ్లెం శేఖర్ గౌడ్ ఏజిఐ ఫ్యాక్టరీ సిబ్బంది డాక్టర్లు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను మర్యా దపూర్వకంగా కలిసిన కొలుసు మోహన్ యాదవ్




**విజయవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం పై దృష్టి సారించిన పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేత కొలుసు మోహన్ యాదవ్ ను నియమించారు. పార్టీలో మొదటి నుంచి విధేయతతో పనిచేస్తున్న నేతలకు తగిన గుర్తింపు ఉంటుందని ఈ నియామకం ద్వారా జగన్ మరోసారి నిరూపించారు. ఈ నియామకం అనంతరం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగన్ మోహన్ రెడ్డిని కొలుసు మోహన్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తన పై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించినందుకు జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీలో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శిగా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను ఏకం చేయాలని, ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. సైనికుడిలా పనిచేస్తాను కొలుసు మోహన్ యాదవ్: జగన్ అప్పగించిన ఈ బాధ్యతను ఒక సవాలుగా తీసుకుంటానని కొలుసు మోహన్ యాదవ్ పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి నిలిచిన కార్యకర్తలకు అండగా ఉంటానని, జగన్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పనిచేస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి, ప్రజా క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ నియామకం పట్ల కృష్ణా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోహన్ యాదవ్ నియామకంతో జిల్లాలో పార్టీకి మరింత ఊపు వస్తుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# క్రీడలతోనే ఆరోగ్యం -- స్నేహభావం

- యువత క్రీడల్లో రాణించాలి
- కోదాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్‌నాయక్



**పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** గ్రామీణ స్థాయి నుంచే యువత క్రీడాస్ఫూర్తితో అభివృద్ధి చెందాలని కోదాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఏన్కూరు మండల పూర్వ క్రీడాకారుల సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీలలో విజయం సాధించిన జట్లకు బహుమతులు అందజేసి, పూర్వ క్రీడాకారులను శాలువాలతో సత్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించే దిశగా పూర్వ క్రీడాకారులు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆటలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యాన్ని పెంచి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. గత నాలుగేళ్లుగా క్రీడాకారులకు ట్రోఫీలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్న దాత చావా మోహన్‌రావును ప్రత్యేకంగా అభినందించారు. నిర్వహించిన క్రికెట్ పోటీలలో తల్లాడ జట్టు ప్రథమ స్థానం, ఏన్కూరు జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ దశరథ్‌నాయక్ దంపతులను క్రీడాకారులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుగులోతు లచ్చిరాంనాయక్, కాంగ్రెస్ నాయకులు చందూలాల్, హరిలాల్‌నాయక్, ఉపాధ్యాయులు నునావత్ శ్రీనివాసరావు, పూర్వ క్రీడాకారులు ఏర్పుల సుధాకర్, రాంబాబు, నాని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మెదక్ జిల్లా వాలీబాల్ క్రీడాకారులు ఎంపిక

**పెన్ సత్తా, ఫిబ్రవరి 14:** చేగుంట మండలం, గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-21 అంతర్ జిల్లాల వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చేగుంట అయిత పరంజ్యోతి, చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ హాజరై క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జిల్లా పేరు ప్రఖ్యాతలను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సెక్రటరీ ఏ. కృష్ణ, మెదక్ సెక్రటరీ కె. రవీందర్, సిద్దిపేట సెక్రటరీ కె. రవీందర్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, సుధర్ సింగ్, సంతోష్ కుమార్, మహేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మహేందర్, స్వామి కుమార్, ఎండి ఇర్ఫాన్, రాబట్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com